

పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ మధుమతి

## ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ పల్లెలు : ఎంపీపీ మధుమతి

ఐనవోలు, అక్టోబర్ 7 : దేశానికి తెలంగాణ పల్లెలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎంపీపీ మార్నేని మధుమతి అన్నారు. శనివారం మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో బోడ్రాయి వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మన గ్రామాలు దేశానికి ఆదర్శనీయంగా నిలుస్తున్న విషయం గుర్తుజేశారు. తెలంగాణ పల్లెలు గతంలో ఏ విధంగా ఉండేవి, ఇప్పుడు ఎలా ఉన్నాయి అనే విషయం అందరి కండ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. ఎంపీటీసీ కద్దూరి రాజు, జిల్లా ఆత్మకమిటీ డైరెక్టర్ రాజు, సొసైటీ డైరెక్టర్ కుమార్, మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్, పంచాయతీ సెక్రటరీ వేణు, నాయకులు తిరుపతి, ప్రతాప్, విక్రమ్, ఆర్ఆర్ యాదవ్, ఆగారెడ్డి, తిరుపతి, సంపత్, రమేశ్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండాలి

రాయపర్తి, అక్టోబర్ 7 : మండలంలోని అన్ని గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు అందరూ ఎన్నికల విధుల నిర్వాహణపై అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల విధుల పర్యవేక్షకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం సమీపిస్తున్న తరుణంలో బూత్ స్థాయి అధికారుల క్షేత్ర స్థాయిలో నిర్వర్తించే కార్యకలాపాలే ఎన్నికల సమయంలో కీలకంగా మారే అవకాశం ఉంటుందన్నారు. ఓటర్ల జాబితాల సవరణలు, చేర్పులు, మార్పులు, తొలగింపులు, అభ్యంతరాల వ్యక్తీకరణ విషయంలో ఎప్పటికప్పుడు బూత్ స్థాయి అధికారులు తమ నివేదికలను ఉన్నత స్థాయి అధికారులకు అందజేయాలన్నారు. అంతేగాక మండలంలోని పోలింగ్ బూత్‌ల పర్యవేక్షణ, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వసతులు, సౌకర్యాల కల్పనలోనూ ఎప్పటికప్పుడు జాగరుకతతో వ్యవహరించాల్సిందిగా ఆయన సూచించారు. మండల డిప్యూటీ తహసీల్దార్ ధరావత్ సూర్యా నాయక్, గిర్దావర్ కొయ్యాడ చంద్రమోహన్, సర్వేయర్ వీరస్వామి, బూత్ స్థాయి అధికారులు నర్సయ్య, వైట్ల త్రివేణి, సంగీత, ఎల్లయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## పత్తి పంటపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న మేనేజర్ శ్రీధర్

పర్వతగిరి, అక్టోబర్ 7: ప్రపంచ పత్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని కల్లెడలో పత్తి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీయూ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ వరల్డ్ కాటన్ డే 2023 థీమ్' పత్తిని సరసమైనదిగా, వ్యవసాయం నుంచి ఫ్యాషన్ వరకు అందరికీ స్థిరమైనదిగా చేయడం అనే అంశం పై రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన పత్తి దిగుబడి పొందాలంటే సేంద్రియ పద్ధతులను అవలంబించాలని, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించాలని పత్తి పంటలో ఎక్కువగా పురుగు మందులు వినియోగిస్తున్నారని, పురుగు మందులను అధికంగా వాడడంతో రైతులు, కూలీలకు ఆరోగ్యం దెబ్బ తినడం, పర్యావరణ దెబ్బ తింటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ మేనేజర్ హిమవర్షిణి, నవ జీవన్ సొసైటీ డైరెక్టర్ రాములు, స్టాఫ్ వెంకన్న, స్కైలాబ్, సుజాత, శ్రీనివాస్, బద్రు, వేణు, మౌనిక, వెంకటలక్ష్మి, మమత, కోమల, రాజు పాల్గొన్నారు.

## ఐనవోలు పాఠశాల పరిశీలన ..



వంటలను పరిశీలిస్తున్న సీఎంవో రాధ

ఐనవోలు, అక్టోబర్ 7 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను కమ్యూనిటీ మొబిలైజ్ ఆఫీసర్ రాధ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరిశీలించి, తొలిమెట్టు ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. పాఠశాలకు హాజరు కాని, పిల్లల తల్లిదండ్రులతో స్వయంగా ఫోన్ చేసి మాట్లాడి రోజూ పాఠశాలకు పంపించేలా చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి, కూరల్లో నాణ్యత ఇంకా మెరుగ్గా ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం వంట వండాలన్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో సునీత, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్, సారయ్య పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు



వర్ధన్నపేట : మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న రవీందర్‌రావు

వర్ధన్నపేట, అక్టోబర్ 7 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఆల్‌ఫోర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేసీఆర్ క్రీడా కిట్లు, బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. పేద కుటుంబాల మహిళలు కూడా బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ప్రతి ఏటా బతుకమ్మ పండుగా ఉచితంగా చీరెలను అందిస్తున్నారన్నారు. అంతేకాక గ్రామాల్లోని యువత సమయాన్ని వృథా చేసుకోకుండా క్రీడల్లో మంచి శిక్షణ తీసుకోవాలనే లక్ష్యంతో కేసీఆర్ క్రీడా కిట్లను యువకులకు అందిస్తున్నట్లు తెలిపారు. యువకులు క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకొని ఎంచుకున్న రంగంలో రాణించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంటే విపక్ష పార్టీల నాయకులు కేవలం రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్‌ను, ప్రభుత్వంపై అర్థంలేని విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రవీందర్‌రావు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోత్ అరుణ, వైస్ చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, కమిషనర్ జోనా, కౌన్సిలర్లు రాజమణి, రవీందర్, రామకృష్ణ, అజీమ్ మహిళలు పాల్గొన్నారు.



పర్వతగిరిలో..

**పర్వతగిరిలో..**

పర్వతగిరి: మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో శనివారం మహిళలకు బతుకమ్మ చీరెలను గ్రామ సర్పంచ్ మాలతీ సోమేశ్వర్‌రావు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో మహిళలకు బతుకమ్మ చీరెలను అందించడం హర్షనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాద్దుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్‌గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డు సభ్యులు బుచ్చమ్మ, రజిత, గౌరమ్మ, నాగుల బాబు, సీసీ కాంత య్య, వీవోఏ ఉమ, కరుణ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

**రాయపర్తిలో..**

రాయపర్తి: మండలంలోని పలు గ్రామాల్లోని మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం సద్దుల బతుకమ్మ–దసరా పర్వదినోత్సవం సందర్భంగా ఉచితంగా సరఫరా చేసిన బతుకమ్మ చీరెలను శనివారం ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. మండలంలోని మైలారం, కాట్రపల్లి, పెర్కవేడు, రాయపర్తి, పానిష్‌తండా, ఊకల్ గ్రామాలలోని మహిళలకు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు లేతాకుల సుమతీయాదవరెడ్డి, బోనగిరి ఎల్లయ్య, చిన్నాల తారాశ్రీ రాజబాబు, గారె నర్సయ్య, బానోతు భద్రూ నాయక్, కుంచారపు హరినాద్, ఎంపీటీసీలు గాడిపల్లి వెంకన్న, బిజ్జాల సంధ్యాసోమనాథం, బండి అనూష రాజబాబు, బిల్ల రాధిక సుభాష్‌రెడ్డి, అయిత రాంచందర్, నార్లాపురం రాజులతో కలిసి గ్రామాల్లోని మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



రాయపర్తి : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఎల్లయ్య

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### డీసీఈబీ కార్యదర్శి కృష్ణమూర్తి



విద్యార్థులకు సూచనలిస్తున్న కృష్ణమూర్తి

రాయపర్తి, అక్టోబర్ 7 : విద్యాభ్యాసం, పరీక్షలు రాసే విధానంలో వెనుకబడుతున్న విద్యార్థులపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విషయ బోధకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీసీఈబీ (డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డు) కార్యదర్శి గారె కృష్ణమూర్తి సూచించారు. శనివారం మండలంలోని రాయపర్తి, మైలారం గ్రామాల్లోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలు, రాయపర్తి, మైలారం, పానిష్ తండాల్లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ వన్ పరీక్షలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులు రాస్తున్న జవాబు పత్రాలను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడే మూల్యాంకనం చేస్తూ ఫలితాలను విద్యార్థులకు తెలియపర్చాలన్నారు. పరీక్షల్లో విద్యార్థులు సాధిస్తున్న ఫలితాల ఆధారంగా విషయ బోధకులు తమ బోధనా తీరులను మార్పులు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాల్సిందిగా ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆజ్మీరా ఉమాదేవి, బండా అరుణారాణి, వనిత, పెదగాని సురేందర్ పాల్గొన్నారు.

# మడికొండలో వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఏసీపీలు డేవిడ్‌రాజ్, మల్లయ్య, బాబులాల్

మడికొండ, అక్టోబర్ 7: మడికొండ చౌరస్తాలో శనివారం సాయంత్రం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు.. కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, ట్రాఫిక్ ఏసీపీ బాబులాల్, క్రైం ఏసీపీ మల్లయ్య ఆధ్వర్యంలో కాజీపేట, మడికొండ, ధర్మసాగర్ పోలీసులు కలిసి పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేశారు. కాగా, ఓ వాహనంలో రూ.4లక్షల 66వేల 500లు లభించడంతో సంబంధిత పత్రాలను పరిశీలించి వదిలేశారు. తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్లు గుజ్జెటి వేణు, సార్ల రాజు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాయపర్తి, అక్టోబర్ 7 : మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల ఆడబిడ్డల వివాహాలు జరిపించిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో భాగంగా ఆర్థిక సహకార చెక్కులను మంజూరు చేసింది. కాగా, ప్రభుత్వం అందజేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నేరుగా లబ్ధిదారుల ఇండ్లకెళ్లి పంపిణీ చేశారు. మండలంలోని మైలారం గ్రామంలో జడ్పీటీసీ రంగు కుమార్, గ్రామ సర్పంచ్ లేతాకుల సుమతీయాదవరెడ్డి, ఎంపీటీసీ గాడిపల్లి వెంకన్నలతో కలిసి అందజేశారు. పెర్కవేడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ చిన్నాల తారాశ్రీ రాజబాబు, ఎంపీటీసీ బండి అనూషారాజబాబు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామితో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గబ్బెట బాబు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, అశ్రఫ్‌పాషా, గబ్బెట యాకయ్య, వెంకన్న, రవీందర్‌రెడ్డి, రాజు, వెంకన్న, సమ్మయ్య, వెంకటాచారి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ ..

కాశీబుగ్గ, అక్టోబర్ 7 : నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని ప్రభుత్వ ఎంపీపీ స్కూల్లో పిల్లలకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వాసవీ క్లబ్ కాశీబుగ్గ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. నిరుపేద విద్యార్థులకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జనార్దన్, వీరభద్రయ్య, మురళీధర్, డాక్టర్ గుండా రవీందర్ పాల్గొన్నారు.